
పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు



# తోటకనుమ ఫారెస్టు బీట్ అధికారి లీలలు ఇంతింత కాదయా!

**అడవి దొంగల సొమ్ముకు అధికారులు దాసోహం**

**వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నది అటవీశాఖ అధికారులే!**

**పలమనేరు డిసెంబరు 21,(పెన్ పవర్):**
ప్రభుత్వం ఇచ్చే జీతానికి బాధ్యతాయుతంగా పనిచేయాలసిన ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం కొంతమంది అమ్మలాంటి ఉద్యోగానికి న్యాయం చేయకుండా అక్రమార్కులతో చేతులు కలిపి అవినీతికి చేయడమే విధిగా బ్రతుకుతున్నారు. ఇందులో మానవ మనుగడకు ఆధారమైన ప్రధాన పంచభూతాలను సైతం కాసుల కక్కుర్తికి అలవాటు పడి ద్రోహం చేస్తున్నారు. ఇలా వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నది అటవీశాఖ అధికారు లేనని స్థానికులు బహిరంగంగా ఆరోపించారు.ఇందులో నియోజకవర్గ పరిధిలోని వి.కోట మండలం తోటకనుమ అటవీప్రాంత బీట్ అధికారి అడవిలో ఉన్న కలపను యధేచ్ఛగా నరికి అమ్ముకుంటున్న వ్యక్తుల వద్ద డబ్బులకు కక్కుర్తి పడి దోచుకుంటున్నా కూడా పైఅధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇందులో అధికారి ఈమధ్య అక్రమ వసూళ్లకు బరితెగించి తీసుకొన్న సొమ్ముల వివరాలు ఇలా.. మోర్నపల్లి బాబు వద్ద 15వేల రూపాయలు,కారుమేగం వద్ద 40వేలు, తమిళనాడు రాష్ట్రం గుడియాతం మద్దిరాళ్ళ విశ్వనాథ్ వద్ద 15 వేలు,కర్ణాటక ములబాగల్ కు రెండు కట్టెలు లోడ్లు 15వేలు, మొగలిపొదల రేవుకు చెందిన విక్కీవద్ద 5వేలు,గ్యాస్ గోడవున్ వద్ద ఎస్.బాబు తలకు బ్యాటరీ కట్టుకు పోయాడని అతని వద్ద 15వేలు,గుర్తు తెలియని రెండు ట్రాక్టర్ల వద్ద 10వేల రూపాయలు తీసుకున్నట్లు తెలిసింది.ఇంత అక్రమ సంపాదన చాలానే ఉంది ఈ అధికారి అక్రమ సంపాదన ఎంత? చదివింది 10వ తరగతి మాత్రమే తన తండ్రి చనిపోతే ఆఉద్యోగం తీసుకొని ఇపుడు అడవినే అమ్ము కుంటున్నారని మండల ప్రజలు గుసగుసలాడు కుంటున్నారు. కావున ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోరా? అని మండల ప్రజలు ప్రశ్నించారు.

**అటవీశాఖ అధికారుల అవినీతి త్రవ్విన కొద్దీ అక్రమాలే**

అధికారపార్టీ నాయకుల ప్రోద్బలంతో మండల పరిధిలోని తోటకనుమ బీట్ ఎఫ్.బీ.ఓ.గా ఇటీవల బదిలీపై నాయకనేరి మరియు తోటకనుమ బీట్ అధికారిగా వచ్చిన సంగతి పాఠకులకు విదితమే.కానీ అధికారి బాధ్యతలు తీసుకోగానే తన వక్రబుద్ధి పోదుకదా! అక్రమకలప వ్యాపారులపై దండ యాత్రచేయడం మొదలు పెట్టాడు.ఒకే నెలలో 1లక్ష రూపాయలు వసూలు చేశాడు.ఈవసూలు చేసిన డబ్బు ప్రభుత్వ ఖజానాకు జమ చేశాడా అంటే అదీలేదు.తన ఖాతాకు మరియు అర్.డీ.ఓ.వేణుగోపాల్ రెడ్డి ఖాతాకు జమ చేసుకున్నారు.రెండు మూడు రోజుల క్రితం గ్యాస్ గొడౌన్ ప్రక్కన అడివిలో వధిలిన తన పశువులు రాలేదని రాత్రీ 8గంటలకు బ్యాటరీ పట్టుకొని వెళుతుంటే సదరు తొటకనుమ బీట్ ఇంచార్జీ ఎఫ్.బీ. ఓ.మురలీ,డీ.అర్. ఓ.వేణుగోపాల్ రెడ్డి అతనిని బంధించి తోటకనుమలో ఉన్న చెక్ పోస్ట్ కు తరలించి, మీరు అంటే (ఎస్.బాబు)ను పిలుచుకొని వెళ్లి మోర్నపల్లి గ్రామపెద్దల వద్ద 15వేల రూపాయలు ఇస్తేసరి, లేదంటే కేసునమోదు చేస్తామని చెప్పి డబ్బులు వసూలు చేశారు. ఆడబ్బు ప్రభుత్వ ఖజానాకు జమ చేశారా అంటే లేదు.ఎఫ్.బీ. ఓ.మురళీ,డీ,అర్.ఓ. వేణుగోపాల్ రెడ్డి పంచుకున్నారని బాధితుడు ఎస్.బాబు వాపోయాడు.ఇప్పుడు వచ్చిన ఎఫ్.బీ.ఓ అక్రమాస్తులు కోకొల్లలు ఇతనికి సహకరిస్తున్న డీ.అర్.ఓ.అక్రమాలు అంతకు రెట్టింపు ఉన్నాయి.కావున ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అటవీశాఖ అధికారులపై జిల్లా అటవీశాఖ అధికారిని కఠినచర్యలు తీసుకోవాలని మండలప్రజలు కోరుకుంటున్నారు.

# కేంద్రంలో ఎన్డీయే కూటమిని గద్దెదించడమే లక్ష్యం

**అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు**



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 22**
ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు తెలిపారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తూ రాజ్యాంగాన్ని నిర్వీరం చేసి సొంత రాజ్యాంగాన్ని అమలు చేయడానికి బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. పార్లమెంటులో అంబేద్కర్ పట్ల కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యాలను ఖండించారు. ఎక్కడ చూసినా కులాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధానాలను బీజేపీ అనుసరిస్తోందని దుయ్యబట్టారు. ఫలితంగా ప్రశాంత భారతదేశంలో ఆశాంతి నెలకొందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ అమలు చేయకపోవడాన్ని తప్పుబట్టారు. కర్నాటక, తెలంగాణాలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు నెలల కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే ఇక్కడ మాత్రం ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఉచిత విద్యుత్ తోపాటు ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యసేవలను కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన విషయాన్ని ప్రజలు మరచిపోలేదన్నారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలనను చూసిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి ఆదేశాలతో రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం అవుతోందన్నారు. ఆ మేరకు తిరుపతి జిల్లాలో కూడా పార్టీ రోజు రోజుకు బలపడుతోందని చెప్పారు. ఆ దిశగా క్యాడర్ ను సమాయత్తం చేస్తూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ బీజేపీ తీసుకొచ్చిన జమిలి ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరంజీవి, ఆంటోని, పవన్, పీఎంరాధా, డీవీసాగర్, గుణశేఖర్, ప్రభ, నవీన్, చందు, ప్రభాస్, అరుణ్, రాజశేఖర్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంట కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాహుల్ బోస్



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 22**
శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రేణిగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రాహుల్ బోస్ ను నియమించారు. ఆ మేరకు ఆదివారం ఆయనకు నియామకపు ఉత్తర్వులను జిల్లా పార్టీ అధ్యక్షులు బాలగురవం బాబు అందించారు. ఈ సందర్భంగా రాహుల్ బోస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పీసీసీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలా రెడ్డి, జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు, నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. రేణిగుంట మండలంలో గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.

# శివయ్య సేవలో ఐటీడిపి స్టేట్ సెక్రటరీ



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 22**
ఆదివారం రోజున ఐటీడిపి స్టేట్ సెక్రటరీ శివకుమార్ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేశారు. వీరికి తెదేపా టి.ఎన్.యస్. ఎఫ్ స్టేట్ సెక్రటరీ బాలాజీ రెడ్డి, శ్రీ కాళహస్తి నియోజకవర్గ ఐటీడిపి అధ్యక్షుడు షేక్ ఖాధర్ స్వాగతం పలికి రాహు కేతు పూజలు చేయించి దర్శన ఏర్పాట్లు చేసారు. దర్శన అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు.

# శ్రీ కాళహస్తీశ్వరుని సేవలో సుప్రీం కోర్టు జడ్జి



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 22**
శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జె.కె మహేశ్వరి కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. దర్శనం అనతరం శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద సుప్రీంకోర్టు జె.కె మహేశ్వరి వారిని దేవస్థానం డిప్యూటీఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలను చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్,పన్నెండవ అడిషనల్ డిస్టిక్ జడ్జి శ్రీనివాస్ నాయక్,మూడవ అడిషనల్ డిస్టిక్ గురునాథం మరియు పి.ఆర్ఓ రవి టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ పాల్గొన్నారు.



# వ్యాసరచన పోటీల్లో ఊరందూరు విద్యార్థిని ప్రతిభ



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్,డిసెంబర్ 22**
రాష్ట్ర పౌర సరఫరా శాఖ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని వై.జాహ్నవి తన ప్రతిభను చాటింది. వినియోగదారుల సంరక్షణ కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలు వాని వినియోగం అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీలలో ఆ విద్యార్థిని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి మాట్లాడుతూ డిసెంబరు 24వ తేదీన వినియోగదారుల జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో రెండు రోజులపాటు జరిగే పోటీలకు జాహ్నవి అర్హత సాధించిందని తెలిపారు. విద్యార్థిని ఈ పోటీలకు తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు కూనాటి సురేష్ ను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ బాబు, శాంతి, రజియా, సుమతి, మురళీ, శ్రీనివాసులు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రి ఒలింపియాడ్‌లో గణిత దినోత్సవ వేడుకలు















**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 22**

పట్టణంలోని శ్రీ గాయత్రి ఒలింపియాడ్ స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని, డిసెంబర్ 22న జరుపుకునే గ్రాండ్ మ్యాథ్ ఎక్స్‌పోను సగర్వంగా నిర్వహించారు. పాఠశాల ఒలింపియాడ్ క్యాంపస్‌లో జరిగిన ఈ కార్యక్రమం, ఉత్సాహభరితంగా పాల్గొని అద్భుతమైన విజయాన్ని సాధించింది. విద్యార్థులు, విద్యావేత్తల నుండి మ్యాథ్ ఎక్స్‌పోలో యువ అభ్యాసకులను ఆకర్షించడానికి గణితంపై ప్రేమను ప్రేరేపించడానికి రూపొందించబడిన ఇంటరాక్టివ్ డిస్‌ప్లేలు, ఆకర్షణీయమైన గణిత సవాళ్లు, హ్యాండ్-ఆన్ కార్యకలాపాలు నిర్వహించారు. ఈ సంఘటన రోజువారీ జీవితంలో గణితశాస్త్రం యొక్క అందం, ప్రాముఖ్యతను హైలైట్ చేసింది, విషయం పట్ల లోతైన ప్రశంసలను పెంపొందించింది.సభకు గౌరవ చైర్మన్ సిహెచ్.రామకృష్ణ రావు మాట్లాడుతూ అంకితమైన గణిత అధ్యాపకులతో పాటు, విమర్శనాత్మక ఆలోచనను రూపొందించడంలో గణితం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రఖ్యాత గణిత అధ్యాపకుడు కాశి రత్నం ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. గణిత విద్య యొక్క అభివృద్ధి చెందుతున్న ప్రకృతి దృశ్యంపై అతని అంతర్దృష్టితో కూడిన ప్రసంగం ఈ సందర్భానికి ప్రతిష్టను జోడించింది, ఈవెంట్ విజయవంతానికి దోహదపడింది. గణిత ఎక్స్‌పో ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని మాత్రమే కాకుండా విద్యార్థులలో గణితంపై ప్రగాఢమైన ప్రశంసలను పెంపొందించడానికి శ్రీ గాయత్రి ఒలింపియాడ్ పాఠశాల ప్రయత్నాలను నొక్కి చెప్పింది. వేడుకల్లో భాగంగా, విద్యార్థులు గణిత శాస్త్ర భావనల స్ఫూర్తితో అనేక నృత్య కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈవెంట్‌కు సృజనాత్మకతను జోడించారు. గణితాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ఆనందించేలా చేయడానికి పాఠశాల యొక్క నిబద్ధతకు, అలాగే విద్యార్థులలో ఆవిష్కరణ మరియు విమర్శనాత్మక ఆలోచనలను పెంపొందించడానికి దాని నిరంతర ప్రయత్నాలకు మ్యాథ్ ఎక్స్‌పో విజయం నిదర్శనంగా నిలుస్తుంది. విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భరద్వాజ్, ప్రధానోపాధ్యాయురాలు నీలు కుమారి, గణిత శాస్త్ర అధ్యాపకులు రామకృష్ణ, శ్రీను, కాశీరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వరీదేవి ఆరాధన మహోత్సవ కరపత్రం ఆవిష్కరణ

**పెన్ పవర్ పామూరు డిసెంబర్ 22**

శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాములవారిదేవస్థానము నందు వెలసియున్న పరాశక్తి స్వరూపిణి జగన్మాత శ్రీశ్రీశ్రీ ఈశ్వరిదేవి ఆరాధన మహోత్సవం తేది 24-12-2024 మంగళవారం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలిపారు. భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ వారు కోరారు. అనంతర కరపత్రాలను ఆవిష్కరించారు.



## మహిళల హక్కులకై నిత్యం పోరాడేది మహిళా సమాఖ్య

### ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్రనాయకురాలు వి. జయలక్ష్మి

**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 22**

దేశంలో మహిళల రక్షణకు వారి హక్కులను కాపాడటంలో ముఖ్య పాత్ర పోషించి పోరాటాలు చేసేది ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య మాత్రమేనని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు వి. జయలక్ష్మి అన్నారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయం ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కందుకూరు మండల జనరల్ బాడీ సమావేశం కారంశెట్టి ఇంద్రజ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు వి జయలక్ష్మి పాల్గొన్నారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జెండాను ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి తుదసి రావమ్మ ఆవిష్కరించారు. అనంతరం ఏఐకేఎస్ రావుల వెంకయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం సనాతన ధర్మాన్ని తీసుకొని రావాలని ప్రయత్నాలు చేస్తుందని దానిని అరికట్టాల్సిన అవసరం అందరిపై ఉందని ఆయన పిలుపునిచ్చారు ధర్మము వలన మహిళలకు ఉన్న హక్కులు రక్షణ కోల్పోయే ప్రమాదం ఉందని అని అన్నారు. దానివలన మహిళలు సొంతంగా ఆలోచించే హక్కును కోల్పోవడంతో పాటు మహిళ ఇంటి నుండి బయటికి రాని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం లో మంత్రిగా పనిచేస్తున్న అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను సైతం విమర్శించడానికి ధైర్యం చేశాడు అంటే బిజెపి ప్రభుత్వం దేశాన్ని నడిరోడ్డున పెట్టే ప్రయత్నం ఎంత దృఢంగా ఉంటుందో అర్థమవుతుందని వాటిని తిప్పి కొట్టాల్సిన అవసరం దేశ ప్రజలపై ముఖ్యంగా మహిళలపై ఉందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు వి జయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల రక్షణకు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన వాటిని అమలుపరచడంలో ప్రభుత్వాలు ఇతరమవుతున్నాయని ఆమె ఉద్యమ చేశారు. దేశంలో ఏదో ఒక మూలన మహిళపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని అందుకు కారణం ప్రభుత్వ విఫలమైన అని ఆమె దుయ్యబట్టారు. బిజెపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని పైకి హిందుత్వం పేరుతో ప్రజలను మభ్యపెడుతూ మహిళలను తొక్కిపడేసే ప్రయత్నంలో ఉన్నారని వాటిని ఎదుర్కోవాల్సిన అవసరం మహిళపై ఉందని ఆమె అన్నారు. ఏ శాఖలోనైనా ఉద్యోగాలు చేసే మహిళలు పై పెత్తనం చలాయించే దిశగా ప్రభుత్వాలు ఉన్నాయని వాటికి నిదర్శనంగా అనేకం బయటపడుతున్నాయని ఆమె అన్నారు. చదువుకునే ఆడపిల్లలను సైతం కీచక ఉపాధ్యాయులు వదలటం లేదని వారిని శిక్షించాల్సిన ప్రభుత్వం వారికి మద్దతు పలుకుతూ చట్టాలను తుంగలో తొక్కుతున్నారని ఆమె ఆరోపించారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే మహిళలు చేయి చేయి కలిపి ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి సుదర్సి రావమ్మ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రకాశం జిల్లా కార్యదర్శి రావులకొల్లు లక్ష్మి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి యర్రంశెట్టి ఆనందమోహన్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కందుకూరు నాయకులు శైలజ, కల్పన, జ్యోతి అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు ఆర్థిక భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీలో ఎమ్మెల్యే ఏలూరి -41మందికి39,39,567 లక్షల చెక్కులు అందజేత







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 22**

ముఖ్యమంత్రి చంద్రబాబు అంటేనే పేద కుటుంబాలకు భద్రత,ఒక భరోసా అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ చికిత్స పొందిన 41 మందికి ఎమ్మెల్యే ఏలూరి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన సీఎంఆర్ఎఫ్ రూ .39, 39,567 చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆప్యాయంగా పలకరించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పేద ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు కొండంత అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి సీఎంఆర్ఎఫ్ ను పునర్నిర్మాణం చేశారన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో పేదలకు ఆర్థిక భరోసా కరువైందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారులోకి వచ్చిన తర్వాత పేదలకు కార్పొరేట్ వైద్య అందించేలా చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. అత్యవసరంలో సైతం కార్పొరేటర్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు పొందిన వారికి ఆర్థికంగా సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఏ ఒక్కరికి సీఎంఆర్ అందించిన దాఖలాలు లేవన్నారు. ఐదు నెలల కాలంలోనే రెండు కోట్లకు పైగా పేదలకు ఆర్థిక భరోసా అందించామన్నారు. పేదల ఆరోగ్య విషయంలో కూటమి ప్రభుత్వం కొండంత భరోసాగా నిలుస్తుందన్నారు. ఆస్పత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్న వారికి సైతం ఎల్ఓసిలు అందజేసి సీఎంఆర్ఎఫ్ వారి ప్రాణాలను కాపాడుతుందన్నారు.సీఎంఆర్ఎఫ్ పేదల పాలిటి వరం గా మారిందన్నారు. చెక్కులు అందుకున్న వారి వివరాలు ఇలా...చిమ్మిరిబండ కి చెందిన దుడ్డు పెద్ద పుల్లారావు 91350, జొన్నతాళి చెందిన శివరాత్రి విశ్వనాథం 52,863, అడుసుమల్లికి చెందిన కొంగర వెంకాయమ్మ 57,700, షేక్ హుస్సేన్ సాహెబ్ 80,500, ఒట్ల వెంకట సుబ్బారావు 55,280, వలపర్లకి చెందిన గోలి కుమారస్వామి 100,000, జక్క శివ కోటేశ్వరరావు 109,615 ,షేక్ మొహిద్దిన్ బి 45,970, గంగవరం కి చెందిన కర్రి చంద్రశేఖర్ 500,000 ,కొనికి చెందిన పి నరసింహారావు 79,125, వీరన్నపాలెం కి చెందిన గుజ్జర్లపూడి రేవతి 44,156 వంకాయలపాడు కు చెందిన యామర్తి స్టీఫెన్ 200,000, పూసపాడు కు చెందిన మద్దిరాల మహేష్ 49,677, కడవకుదురు చెందినవెంకట సుబ్బారావు 250,000, ఇసుక దర్శి కు చెందినషేక్ ముంతాజ్ బేగం 98,100, షేక్ మస్తాన్ బి 102,658, కోలలపూడి కి చెందిన మారుతీ ధర్మ తేజ 59,450 ,తిమ్మరాజుపాలెం కి చెందిన మిరియాల సుబ్బయమ్మ 50,160, ఇడుపులపాడు కి చెందిన గోరంట్ల శ్రీదేవి 99,900, గోరంట్ల పద్మావతి 100,00, అదిపూడి కి చెందిన మాదల పద్మావతి 300,00, కారంచేడుకు చెందిన సువర్ణ కుమారి 1,37,450, జరుబులవారిపాలెం కి చెందిన జెర్రిపోతుల శ్యామిలీ 58,110 , నాదెండ్ల లక్ష్మి 53,324 ,మార్టూరు కు చెందిన మందపాటి అంజయ్య 65,250, షేక్ బుడే 136,103 ,షేక్ చేరుకూరి సుభాని 47,900, రాజు బంగారు పాలంకి చెందిన సూరిని వెంకట దీపిక 97,503, మున్నంగి వారిపాలెం కి చెందిన చెరుకూరి హరితులయమ్మ 58,000, చింతపల్లి పాడుకు చెందిన జంపని పెద్దబ్బాయి 1,44,200 , కటారివారి పాలెంకి చెందిన ఎలగల నాగమ్మ 25,145, నాగండ్లకి చెందిన పేర్ని నాగేశ్వరరావు 200,000, భీమవరం కి చెందిన సోమల పద్మ 20,000, పెద్ద గొల్లపాలెం కి చెందిన వడ్లమూడి హైమావతి 31,377, కోనంకి చెందిన తాళ్లూరి అహల్య 35,688, ఉప్పలపాటి నరసయ్య 37,551, వెంకటప్పయ్య 30,166, నాగరాజు పల్లికి చెందిన సిహెచ్ లక్ష్మీనారాయణ 23,400, దుద్దుకూరు కి చెందిన మువ్వ రామ సుబ్బులు 57,260లకు ఎమ్మెల్యే ఏలూరి చెక్కులను అందజేశారు.

## ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

**కమిషనర్ డానియల్ జోసెఫ్**



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, డిసెంబర్ 22**

కనిగిరి పురపాలక సంఘం పరిధిలో ఫ్లెక్సీలు ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలని లేని యెడల వాటిని తొలగిస్తామని మునిసిపల్ కమీషనర్ కె డానియల్ జోసెఫ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పురపాలక సంఘం వారి అనుమతులు లేకుండా పట్టణంలో కట్టిన ఫ్లెక్సీలు తొలగించి శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఎవరైనా ఫ్లెక్సీలు కట్టాలని అనుకునేవారు పురపాలక సంఘం పరిధిలోని పట్టణ విభాగం అధికారులను సంప్రదించి తగు రుసుమును చెల్లించి, నిర్ణీత గడువులో తొలగించాలని కోరారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి రెండవ అర్ధ సంవత్సరం ఇంటిపన్ను, కుళాయి పన్నులు గృహ యజమానులు ఈనెల 31వ తేదీ లోపు చెల్లించి వడ్డీ రాయితీ పొందాలన్నారు. గృహ యజమానులు సకాలంలో ఇంటి, నీటి పన్నులు చెల్లించి మునిసిపల్ అభివృద్ధికి తోడ్పాడాలని కమీషనర్ కోరారు.

## మామా సెలూన్‌ను ప్రారంభించిన పందిటి హరీష్, కొణిజేటి రమణయ్య, ఏడుకొండలు





**పెన్ పవర్ పామూరు డిసెంబర్ 22**

పట్టణంలోని కనిగిరి రోడ్ నందు మామా సెలూన్ ని ప్రారంభించిన తెలుగు యువత అధ్యక్షుడు, ఫోర్ మెన్ కమిటీ మెంబర్ పందిటి హరీష్, బిజెపి నాయకులు కొణిజేటి రమణయ్య, జనసేన నాయకులు ఏడుకొండలు. ఈ సందర్భంగా వారు రిబ్బన్ కట్ చేసి సెలూన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కిట్టు, అంబురి నాగూర్, సాయికుమార్, సోమిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి నా లక్ష్యం

### వెలిగొండ ప్రాజెక్టు ను మోపాడుకు అనుసంధానం చేస్తాం

### రైతు సంక్షేమానికి రిజర్వాయర్ పాలకవర్గం పనిచేయాలి

### మోపాడు రిజర్వాయర్ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం లో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

**పెన్ పవర్ పామూరు డిసెంబర్ 22**

కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తున్నానని, వంద సంవత్సరాల చరిత్ర కలిగిన మోపాడు రిజర్వాయర్ ను వెలుగొండ ప్రాజెక్టు కు అనుసంధానం చేసి ఈ ప్రాంతం క్షామ పీడిత నివారణ చర్యలు కు కృషి చేస్తానని,నింజ్జ్, త్రిబుల్ ఐటీ, రైల్వే, రోడ్లు, సాగునీరు, తాగునీరు కు కావలసిన నిధులు కోసం ప్రణాళిక లు ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందజేయడం జరిగిందని కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి అన్నారు. మోపాడు బంగ్లా వద్ద రిజర్వాయర్ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. పరిశీలకులుగా గంగోడ నాగేశ్వరరావు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికైన రిజర్వాయర్ పాలకవర్గం రైతు సంక్షేమానికి కృషి చేయాలన్నారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందించే చర్యలు చేపట్టి రైతులకు అండగా నిలవాలి అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసే బాధ్యతలు తీసుకుంటుందన్నారు. చైర్మన్, వైస్ చైర్మన్ లు చుంచు కొండయ్య, మోరబోయిన నరసింహ యాదవ్ లు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో అప్పగించిన పదవులకు న్యాయం చేస్తామని, శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో రిజర్వాయర్ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి, రైతుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో డిఈ విజయ భాస్కర్, ఏఈ ప్రసాద్, పీసీ పల్లి పల్లె టిడిపి మండల అధ్యక్షులు వేమూరి రామయ్య, మండల టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు, వివిధ ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర చౌదరి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, మాజీ జెడ్పిటిసి హుస్సేన్ రావు యాదవ్, పచ్చా పేరయ్య, దేవరపు మాల్యాద్రి, కౌలూరి కాజారాంతుల్లా తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య సమస్యలతో వైద్యం చేయించుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నవారికి సీఎంఆర్ఎఫ్ ఆసరా

### - 9మంది లబ్ధిదారులకు రూ.19,68,731/-ల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, డిసెంబర్ 22**

ఆరోగ్య సమస్యలతో వైద్యం చేయించుకొని ఆర్థికంగా ఇబ్బంది పడు తున్న వారికి సీఎంఆర్ఎఫ్ ఆసరాగా నిలుస్తుందని కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. అమరావతి గ్రౌండ్స్ టీడీపీ కార్యాలయంలో ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నియోజకవర్గ పరిశీలకులు గంగోడు నాగేశ్వరరావుతో కలసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య సమస్యల కారణంగా చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న 9మందికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయ్యేవిధంగా ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని లబ్ధిదారులకు రూ.19, 68,731/- ల చెక్కులను అందించారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసి కుటుంబానికి ఆసరాగా నిలిచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వివిఆర్ మనోహర్ రావు, ఐవి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# వరుస భూకంపాలపై ప్రకాశం కలెక్టర్ ను నివేదిక కోరిన మంత్రులు గొట్టిపాటి, డోలా

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 22**

ప్రకాశం జిల్లాలో వరుస భూప్రకంపనలు రావడంపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామిలు దృష్టి సారించారు. గత రెండు రోజులుగా జిల్లాలోని దర్శి నియోజకవర్గంలో వరుసగా భూ ప్రకంపనలు రావడం పై ప్రకాశం కలెక్టర్ తో ఇరువురు మంత్రులు మాట్లాడారు. తరచుగా ఆ ప్రాంతంలో భూ ప్రకంపనలు ఎందుకు వస్తున్నాయో తెలుసుకోవాలని సూచించారు. అంతే గాకుండా ఈ విషయంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ వారితో మాట్లాడి తెలుసుకోవాలని కలెక్టర్ ని ఆదేశించారు. భూ ప్రకంపనలు ఎందుకు వస్తున్నాయి, ఎక్కడ భూకంప కేంద్రం నమోదు అవుతుంది లాంటి వివరాలను తెలుసుకునేందుకు ఎన్జీఆర్ఐ శాస్త్రవేత్తలతో కూడా చర్చించాలని మంత్రులు సూచించారు. ప్రకాశం జిల్లాలో వచ్చిన వరుస భూకంపాలపై సమగ్ర నివేదికను ఇవ్వాలని కలెక్టర్ ను మంత్రుల గొట్టిపాటి రవి కుమార్, డీబీవీ స్వామిలు కోరారు. భూకంపంపై ప్రజలు ధైర్యంగా ఉండావాలని, ఎవరూ భయభ్రాంతులకు గురికావద్దని పిలుపునిచ్చారు.



## హెల్మెట్ ధారణపై నగర ట్రాఫిక్ పోలీసుల అవగాహన






**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 22**

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు రహదారి ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఒంగోలు ట్రాఫిక్ సి.ఐ పాండు రంగారావు ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలు టౌన్ లో ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలు, హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ వై. పాండు రావు మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని, వాటి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. కావున ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలన్నారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని హెచ్చరిస్తున్నారు. హెల్మెట్ ధరించని వారిపై కఠినంగా మోటారు వాహనాల చట్ట ప్రకారం జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, హెల్మెట్ ధరించటం ద్వారా మీ భద్రత, మీ కుటుంబం యొక్క ఆనందం గురించి ఆలోచించాలని అధికారులు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు, సిబ్బంది, రాయల్ ఎన్ఫీల్డ్ షోరూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖురాన్ కంఠస్థ పోటీలు



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 22**

యునైటెడ్ ఫోరం ఫర్ ఖు రానిక్ స్టడీస్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక చిన్న మసీదు లో సున్నా నుండి 12 సంవత్సరముల లోపు బాల బాలికలకు ఖు రాన్ కంఠస్థ పోటీల ప్రీ క్వార్టర్ ఫైనల్ పోటీలను నిర్వహించారు ఈపోటీల్లో 50 మంది బాలబాలికలు కంఠస్థం చేయబడిన ఖురాన్ ఆయతులను, వాటి అనువాదాన్ని పఠించారు ఇందులో ప్రతిభ కనబర్చిన 18 మంది విజేతలను ఎన్నుకోవడం జరిగింది. వీరిని రాష్ట్రస్థాయి క్వార్టర్ ఫైనల్ కొరకు మార్కాపురం పంపడం జరుగుతుందని తెలిపారు సెమీఫైనల్ నెల్లూరులో, ఫైనల్ విజయవాడలో జరుగుతాయని ఫైనల్ విజేతలకు ప్రథమ బహుమతి 20000, రెండో బహుమతి 15000, మూడో బహుమతి 10000, మరిన్ని కన్సోలేషన్ బహుమతులు అందజేయబడతాయన్నారు. పోటీ విజేతలకి సర్టిఫికెట్ తో పాటు బహుమతులు అందజేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో పట్టణంలోని అన్ని మసీదుల ఇమాములు, మస్జిద్ కమిటీ అధ్యక్షులు పాల్గొని విజేతలను అభినందించారు మౌలానా అబ్దుల్ రషీద్, మౌలానా అబ్దుల్ హక్, ముఫ్తీ ముహమ్మద్ అలీ, హాఫీజ్ ముహమ్మద్ ఉస్మాన్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ పి .ఖాదర్ ఖాన్, హ్యూమన్ రైట్స్ చైర్మన్ ఎండి రఫీ, అక్బర్ అలీ, అప్సర్ భాష, దాదా పీరా, కాంట్రాక్టర్ ఖాదర్ వలీ తదితరులు పాల్గొని విజేతలను అభినందించి, బహుమతి ప్రదానం చేశారు.

## సీఎం సహాయ నిధి నుండి 5 మందికి చెక్కులు అందించిన మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి

**మార్కాపురం పెన్ పవర్ డిసెంబర్ 22**

మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణ రెడ్డి హాస్పిటల్స్ లో చికిత్స పొందిన పేషంట్లకు సీఎం సహాయ నిధి నుండి 5 మంది కి చెక్కులు అందించారు. చెక్కులు పొందిన వారిలో బత్తుల నాగేంద్రబాబుకు 76,700 రూపాయలు, రెడ్డె బోయిన శ్రీనివాసులకు 43,300 రూపాయలు, పల్లెకొండ శైలజకు 51,500 రూపాయలు, కటకం వెంకట్ రెడ్డి కి 37,192 రూపాయలు, దండ బోయిన వెంకటేశ్వర్లుకు 64,809 రూపాయలు మొత్తంగా 2,73,501 రూపాయల చెక్కులను అందించారు. అదేవిధంగా మార్కాపురం నియోజకవర్గం లోని మన టి డి పి యాప్ లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి ప్రశంస పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి అభినందించారు.



## నేడు అయ్యప్ప స్వామి మహా అన్నదాన



**పెన్ పవర్ పామూరు డిసెంబర్ 22**

60 రోజుల నుండి మాల ధరించిన స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.నేడు మహా అన్నదాన కార్యక్రమం శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్ గుత్తి కొండయ్య మాట్లాడుతూ మండల ప్రజలందరూ వేలాదిగా పాల్గొని ఈ మహా అన్నదాన కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా కోరుకుంటున్నారు.

## పురందేశ్వరిని మర్యాదపూర్వకంగా కలసిన విజయలక్ష్మి



**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 22**

రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గు బాటి పురందేశ్వరిని ఆదివారం నాడు జిల్లా బిజెపి అధికార ప్రతినిధి, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి కలిశారు ఒంగోలులోని పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి విచ్చేశారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా బిజెపి అధికార ప్రతినిధి విజయలక్ష్మి ఆమెను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ముందుగా పురందేశ్వరిని పుష్పగుచ్చం అందజేసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా పురందేశ్వరి విజయలక్ష్మి తో ఆప్యాయంగా మాట్లాడి జిల్లాలోని బిజెపి పార్టీతో పాటు వివిధ అంశాలను చర్చించారు ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు కూడా పాల్గొన్నారు.

## పద్మశాలియ సంఘం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం





**మార్కాపురం పెన్ పవర్ డిసెంబర్ 22**

మార్కాపురం పట్టణంలోని శ్రీ మార్కండేశ్వర పద్మశాలీయ బహూత్తమ సేవా సంఘం సర్వసభ్య సమావేశం ఆ సంఘ గౌరవ అధ్యక్షులు కందగట్ల కేశవ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్టీసీ డిపో మేనేజర్ అవ్వరు శ్రీధర నరసింహులు, ఉపాధ్యాయులు ఉక్కడపు సుధాకర్ లు అతిథులుగా హాజరై మాట్లాడుతూ కమిటీ సభ్యులందరి సహకారంతో కలిసికట్టుగా పనిచేస్తే సంఘ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రిటైర్డ్ ఎమ్మార్వో అడిగొప్పుల వేణుగోపాల్ ,పెద్దారవీడు ఎంఈఓ ప్రగడ శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీ మార్కండేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం కృషి చేయాలని అన్నారు. అనంతరం సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. నూతన అధ్యక్షులుగా గంజి రవీంద్ర, ప్రధాన కార్యదర్శిగా కందగట్ల ఆదినారాయణ, కోశాధికారిగా గోపిశెట్టి గోపి నాథుడు లతోపాటు ఉపాధ్యక్షులుగా నారాయణ శ్రీరామచంద్రమూర్తి, అవ్వారి విజయ సారథి, తనికంటి ఈశ్వరయ్య లు సహాయ కార్యదర్శులుగా ఈపూరి సుబ్బయ్య, అనుముల కిషోర్ లు ఉప కోశాధికారులుగా ప్రగడ పవన్, తనీకంటి నాగేంద్ర, దిగదారి నాగేంద్ర లతోపాటు మరో 18 మంది కార్యవర్గ సభ్యులతో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేసింది. ఎన్నిక అనంతరం నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కమిటీ సభ్యులందరితో కలిసి పద్మశాలియ సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని సేవా కార్యక్రమాలు పెద్దల సలహా మేరకు ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో చిన్నగంజాం అభివృద్ధి

**ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి**

**తీర ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు కట్టుబడి ఉన్నాం**

**శరవేగంగా అభివృద్ధికి అద్భుత ప్రణాళికలు**

**రహదారుల నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు**

**ఐదు నెలల్లోనే అద్భుతమైన ప్రగతి**

**ప్రభుత్వ అవకాశాలతో ఈ ప్రాంత రూపురేఖలు మారుస్తా**

**కడవకుదురు అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే ఏలూరి**

**సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరి**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 22**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో చిన్నగంజాం మండల అభివృద్ధికి పాటుపడతానని, అభివృద్దే తారక మంత్రంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని కడవకుదురు గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ పెద్దపూడి విజయ్ కుమార్, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు తో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ దేశానికి స్వేచ్ఛ స్వాతంత్ర్య ఫలాలను అందించిన ఘనత అంబేద్కర్ కే దక్కుతుందన్నారు. సమాజంలో అసమానతలు తొలగించేలా ప్రజలకు హక్కుల కల్పనలో అంబేద్కర్ ఎనలేని కృషి చేశారన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి దోహద పడిందన్నారు. చిన్నగంజాం మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్నానన్నారు. వచ్చిన అవకాశాలను వినియోగించుకుంటూ మండలాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు పాటుపడతానన్నారు. అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రగతి బాటలు వేస్తానని పేర్కొన్నారు. గత ఐదేళ్లు వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అయినా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల వారి అరాచకాల నుంచి చట్టం న్యాయంతో బయట పడగలగామన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల దుర్మార్గపు పాలన ను అంతం చేసేందుకు ఓటు అనే వజ్రాయుధంతో అరాచక వాదుల ఆట కట్టించ గలిగించామన్నారు. అభివృద్ధి సంక్షేమం ముందుచూపు కలిగిన చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర పునర్మాణం శర వేగంగా జరుగుతుందన్నారు. రాష్ట్రంలో రోడ్లు తాగునీరు సాగునీరు కల్పనకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. ఐదు నెలల కాలంలోనే పర్చూరు నియోజకవర్గంలో 36 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లు అభివృద్ధిని అటకెక్కించి రాజకీయ పబ్బం గడుపుకుందని ధ్వజమెత్తారు. చినగంజం మండల అభివృద్ధికి పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. మండల పరిధిలోని తీర ప్రాంతంలో ఓడల తయారీ పరిశ్రమకు, పోర్టు నిర్మాణానికి ఈ ప్రాంతం అనుకూలంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా ఈ ప్రాంతం అనుకూలంగా ఉందని రిపోర్టులు అందాయని ,వాటి నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. చిన్నగంజాం తీర ప్రాంతం అమరావతి రాజధానికి, విమానాశ్రయానికి ఒక దగ్గరలో ఉన్నాయన్నారు. ఇవన్నీ అవకాశాలు పరిశ్రమల నిర్మాణానికి అనుకూలమని తెలిపారు. ఈ ప్రాంత యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. అవసరమైన మానవ వనరులు ఉన్నా ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే రాష్ట్ర అభివృద్ధిలో కీలకంగా ఉంటుందన్నారు. చిన్నగంజాం మండల కేంద్రాన్ని కలుపుతూ అనేక హైవే లకు కనెక్టివిటీ పెరిగేలా హైవేల నిర్మాణానికి ప్రతిపాదనలు చేసినట్లు వివరించారు. ఇప్పటికే మూడు హైవే లను కలుపుతూ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. మరో ఆరు హైవే లను కలిపేలా ప్రణాళికల రూపొందించినట్లు చెప్పారు. ఇన్ని అవకాశాలు ఉన్న చిన్నగంజాం మండలాన్ని టూరిజం హబ్ గా, పరిశ్రమలు హబ్ గా రూపొందించి ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభాకర్, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పొద వీరయ్య, నక్కల నారాయణ, నక్కల రాఘవ, కుమార్, వీరస్వామి, నాగరాజు, లాజర్, తదితరులు పాల్గొన్నారు.

**సెమీ క్రిస్టమస్ వేడుకల్లో ఎమ్మెల్యే ఏలూరి.....**

కడవకుదురు గ్రామంలో నిర్వహించిన సెమీ క్రిస్టమస్ వేడుకల్లో ఎమ్మెల్యే ఏలూరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్లు ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక ప్రార్ధన నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.

### పప్పు శనగ రైతులను వెంటాడుతూ

# నట్టేట ముంచుతున్న అకాల వర్షాలు

**ఈ ఏడాది పప్పు శనగ పంటపై భారీ ఆశలు పెంచుకున్న రైతులు**

**తుఫానుల ప్రభావంతో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న పప్పు శనగ పంట**

**కోలుకోలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న రైతాంగం –పంటల**



**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 22**

కొమరోలు మండలంలో పప్పు సెనగ పంట సాగు చేసిన రైతులను అకాల వర్షాలు వెంటాడుతూ నట్టేట ముంచేస్తున్నాయి. ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురిసి చెరువులు నిండకపోవటంతో రైతులు మాగాణి పంటల సాగు పై ఆశలు వదులుకొని మెట్ట పంటల సాగుకు ప్రాధాన్యత ఇచ్చారు. అందులో భాగంగా సజ్జ జొన్న, కంది, మినిము తదితర పంటలతో పాటు రెడ్డి చర్ల ,సూరవారిపల్లె, బాదినేని పల్లె ,ఎడమ కళ్ళు, ముక్తాపురం ,రెడ్డి చర్ల ,దద్దవాడ, తాటిచెర్ల ,నల్లగుంట్ల తదితర పంచాయతీల పరిధి లోని రైతులు తమ పొలాల్లో అధిక విస్తీర్ణంలో పప్పు శనగ పంటను సాగు చేశారు. ఇక చింతలపల్లి పుల్లారెడ్డిపల్లి తదితర పంచాయతీలలో కూడా రైతులు తక్కువ విస్తీర్ణంలో పప్పు సెనగ పంట సాగు చేశారు. దాదాపు రెండు నెలలపాటు పంటను కాపాడుకుంటూ పంట పై ఆశలు పెంచుకున్నారు. మరో నెల రోజులు గడిస్తే పప్పు శనగ పంట అధిక దిగుబడులతో చేతికి అంది రైతులను ఆదుకునేది. అయితే గత నెలలో కురిసిన అకాల భారీ వర్షాలకు పప్పు శనగ పంట దాదాపు 70 నుంచి 80% దెబ్బ తిన్నది. పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో పప్పు శనగ పంటతోపాటు వ్యవసాయ బోర్ల కింద సాగుచేసిన చేసిన వరి పంటతోపాటు పొగాకు ,కంది తదితర పంటలు కూడా దెబ్బతిన్నాయి. దీనితో రైతులు తీవ్ర నష్టాల గురై కృంగిపోయారు. మిగిలిన కొద్దిపాటి పప్పు సెనగ పంట అయినా చేతికి అంది వస్తుందని ఆశించి ఆశలు పెంచుకున్న రైతాంగానికి ఇటీవల కురిసిన చిరుజల్లు కూడా ఆందోళనకు, ఆవేదనకు గురిచేసాయి. పప్పు సెనగపై ఏర్పడిన పులుసు చిరుజల్లుల కారణంగా పూర్తిగా కారిపోతున్నదని, అంతేకాక మంచు కురిసినా కూడా పప్పు సెనగపప్పు తీవ్ర నష్టమేనని రైతులకు తెలిపారు . ఈ ఏడాది సాగుచేసిన పప్పు సెనగ పంట పై అకాల వర్షాలు తీవ్ర ప్రభావం చూపి తమను నట్టేట ముంచేశాయని రైతులు వాపోతున్నారు .అకాల వర్షాల వలన పప్పు శనగ పంట తీవ్రంగా దెబ్బతినడంతో ఆ పంట పై ఆశలు వదులుకున్న పలు గ్రామాల్లో రైతులు తాము సాగుచేసిన పప్పు శనగ పంటను దున్నేస్తున్నట్లుగా కొందరు రైతులు చెబుతున్నారు. కావున తుఫానులు, అకాల వర్షాల వలన దెబ్బతిన్న పప్పు సెనగ పంటతోపాటు మిగిలిన అన్ని రకాల పంటల నష్టాలను అంచనా వేయించి తమకు నష్టపరిహారం అందే విధంగా కృషి చేయాలని మండలంలోని రైతులు సంబంధిత శాఖ అధికారులకు సిబ్బందికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## నాలుగోవసారి కాట్వా కనిగిరి నియోజకవర్గ ఏమినెంట్ పర్సన్‌గా ఎంపీటీసీ ఆకుపాటి



**పెన్ పవర్ పామూరు డిసెంబర్ 22**

ఏపీ కాట్వా ప్రకాశం జిల్లా పదో వార్షికోత్సవ కార్యక్రమం సందర్భంగా జిల్లా కాట్వా వారి ఆహ్వానం మేరకు కనిగిరి నియోజకవర్గ కాట్వా ఎమినేట్ పర్సన్ గా పామూరు పట్టణానికి చెందిన ప్రకాశం జిల్లా ఎంపీటీసిల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ వరుసగా నాలుగోసారి ఈ సమావేశంలో పాల్గొని కాట్వా గురించి తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ పదవ తరగతిలో 550 మార్కులు పైబడిన 7 మంది విద్యార్థులకు 20 వేల రూపాయలు తనవంతుగా స్కాలర్షిప్ రూపాన అందజేయడం జరిగినది అనంతరం ఏపీ కాట్వా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ ని ఘనంగా సన్మానించి మెమొంటోను బహుకరించారు ఈ కార్యక్రమంలో ఏపీ కాట్వా వ్యవస్థాపకులు కొల్లా నారాయణ,ఫణీంద్ర కుమార్, జిల్లా కాట్వా అధ్యక్షులు బి శ్రీనివాసరావు, శ్రీనివాసరావు తూము శ్రీనివాసరావు, శ్రావణి వెంకటేశ్వర్లు, కుప్ప రంగ సాయి, మలగా రమేష్,జిల్లా ఎక్స్క్యూట్ మెంబర్ గద్దె సుధాకర్, కొంకనాల రామ్మోహన్రావు , ఎన్ వెంకటరామయ్య, నరసింహారావు జిల్లా కాట్వా సభ్యులు మరియు వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## యశస్విని వైద్య శాలలో సెమీ క్రిస్మస్ సందడి.






**పెన్ పవర్, కంభం డిసెంబర్ 22**

కంభం పట్టణంలోని యశస్విని వైద్యశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా క్రిస్మస్ తాత ప్రదర్శన వైద్యశాలలో ఆకట్టుకున్నది. వైద్యశాలకు వచ్చిన క్రిస్మస్ తాతను సిబ్బంది ఆహ్వానించారు. క్రిస్మస్ ఆరాధన ప్రార్ధనలు కీర్తనలు ఆలపించి ఆకట్టుకొనడం జరిగింది. క్రిస్మస్ తాతకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇమామ్ మౌజన్‌ల గౌరవ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 22**

గిద్దలూరు లోని బిలా ల్ మస్జీద్ ఆదివారం ముస్లిమ్ మైనార్టీ అభివృద్ధి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుడిసె మహబూబ్ భాష అధ్యక్షతన ఏర్పాటైన గిద్దలూరు నియోజక వర్గ మస్జీద్ కమిటీల ముతవల్లి లతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా అల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీమ్ హాజరు హాజరయ్యారు. ముస్లీం మైనార్టీ అభివృద్ధి సంఘము అధ్యక్షులు గుడిసె మహబూబ్ భాష మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి దాదాపు యెనిమిది నెలలు అవుతోంది ఇప్పటివరకు మస్జీద్ లలో పని చేసే ఇమామ్ మౌజాన్ ల గౌరవ వేతనాలు అందక మస్జీద్ ల కమిటీ లు ఇబ్బంది కి గురి అవుతున్నారని తొమ్మిది నెలలు నుండి గౌరవ వేతనాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కావున త్వరగా వేతనాలు విడుదల చేయాలని కోరుతూ ఈ ప్రభుత్వం మస్జీద్ ల మెయింటెన్స్ కొరకు ప్రతి మస్జీద్ కు ప్రతి నెల ఐదు వేలు చెల్లించే విధముగా జి ఓ విడుదల చేసినందుకు ముస్లిమ్ మైనార్టీ ల తరపున కూటమి ప్రభుత్వం నకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్య అతిథి అకుమల్ల రహీమ్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ముస్లిమ్ ల సంక్షేమం ,అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ బడ్జెట్ లో నిధులు కేటాయించి నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఇంకా ఏటువంటి ఆదాయము లేని మస్జీద్ లు రాష్ట్రం లో చాలా ఉన్నాయని. అరత ఉన్న ప్రతి మస్జీద్ కు గౌరవ వేతనాలు అందే విధముగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఆ నిధులను త్వరగా విడుదల చేసి ముస్లిమ్ ల అభివృద్ధికి పాటుప్పడాలని కోరారు.ఈ సందర్భముగా మా అల్మద ద్ ఫౌండేషన్ ద్వారా ఒక్క సంవత్సర ఉర్దూ , అరబిక్ భాషల లెస్ సర్టిఫికెట్ కోర్సు లలో మీ పిల్లలను చేర్పించి మన మాతృ భాష ప్రతి విద్యార్థి నేర్చుకొనే విధముగా ప్రయత్నించి అడ్మిష్షన్ లు తీసుకునే విధముగా ప్రోత్సహించాలని కోరారు.అడ్మిషన్ లకు చివరి తేదీ జనవరి నెల 30 తేదీ లోపు అడ్మిషన్ లు తీసుకోవాలని తెలిపారు. కోర్సు పూర్తి అయిన వారికి నేషనల్ కౌన్సిల్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఉర్దూ లాంగ్వేజ్ ,ఢిల్లీ అనే సంస్థ నుండి సర్టిఫికెట్.



అందజేస్తామని మస్జీద్ కమిటీ ప్రెసిడెంట్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పి. జఫ్రుల్ల ఖాన్ ,ప్రధాన కార్యదర్శి గోల్కొండ చాంద్ భాష,గౌరవ అధ్యక్షులు హుస్సేన్ ఖాన్ వివిధ మస్జీద్ ల ముత్తవల్లి లు సయ్యద్ పీర ఖాన్, షైక్ సయ్యద్,లతిషా వలి,నన్నే వలి,మభుఃఖాన్,ఖాసిం ఖాన్,మొహమ్మద్ రఫీ, దాద పీరా,ఖాసిం,సాదక్ హుస్సేన్,పల్నాటి లతీఫ్,దస్తగిరి,ఖాదర్ వలీ,మహబూబ్ సాహెబ్,హుస్సేన్ వలి,మాగ్బుల్,అల్లబకష్,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ మర్చంట్ అధ్యక్షుడిగా నటుకుల



**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ డిసెంబర్ 22**

పట్టణంలోని జనరల్ మర్చంట్ అసోసియేషన్ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని,నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నటుకుల వెంకటనారయణ అన్నారు. యర్రగొండపాలెం పట్టణంలో ది జనరల్ మర్చంట్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం స్దానిక వాసవి కన్యకా పరమేశ్వరిదేవస్దానంలో జరిగాయి.అధ్యక్షులుగా నటుకుల వెంకటనారయణ,కార్యదర్శిగా గజ్వల్లి శ్రీరాములు,కోశాధికారిగా గుర్రం శ్రావణ్ కుమార్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి ప్రసంగించారు.